# క్రికెట్... క్రికెట్...

శివకామేశ్వరమ్మ మాటవేదం.

పెళ్ళాంతో సరససల్లాపం - శివకామేశ్వరమ్మ సలహాలేనిదే లేదు. పిల్లలకి అచ్చట - ముచ్చట శివకామేశ్వరమ్మ చెవిన వేయనిదే కుదరదు. ఇన్నేళ,

ప్రపంచాన్నంతటినీ ఆ జగద్రక్షకుడైన విష్ణువు




**ఆఇంట సర్వాధికారాలు శివకామేశ్వరమ్మగారి సొత్తు. ఆవిడ గీచిన గీటు దాటే సత్తా ఇంట్లో ఒక్కరి కంటి ఒక్కరికి లేకుండా పోయె!!**

ఒకే ఒక్క బిడ్డడిని కని శిరోముండనానికి సిద్ధపడిందామె. ఆమె తన కొక్క సంతానం అన్న ముద్దుముచ్చట్ల మాట లేకుండా చాలా కటువుగా పెంచింది రామావతారాన్ని. డబ్బున్నం ఇస్తే దినుసులు వచ్చే ఆ చౌకదినాల్లో కూడా డబ్బు ఎయమ్మైపోయి గడ్డుగానే వెక్కిరించాయి రోజులు.

ఫలితం రాత్రి పగలు ఆ ఇంట చాకిరీలు బంధువులన్న వాళ్ళు పేరుకేగాని పరిస్థితుల పట్ల జాలిక్కారు

ఎట్లాగో తల మునకలైనాక - రామావతారం ఒక ఉద్యోగస్తుడై ముగ్గురు బిడ్డల తండ్రి అనిపించుకున్నాడు అయినప్పటికీ తల్లి నడిపిస్తున్నట్లు ఆ ఇంటి పెత్తనమంతా శివకామేశ్వరమ్మే వహిస్తోంది

రామావతారం కూడా ఓర్పు - సహనం నూటక నూరుపాళ్ళు వున్నవాడు కాబట్టి ఇంతకాలం తల్లిదగ్గర మనగలిగాడు లేదా యీ పాటకోపెళ్ళాం - ఎల్లలో జెండా ఎత్తేసేవాడు

అత్తగారి ఆంక్షలకీ – అదుపాజ్ఞలకీ సడలింపులు లేకుండా తలొంచుకు పని చేసుకుపోవటం సునందపని.

మనవలు ఎదిగేదాకా శివకామేశ్వరమ్మగారిది ఓ పంథా! ఒక ఈ డొచ్చాక వాళ్ళని అదుపులో పెట్టడం – అజ్ఞల్లో వుంచటం ఆవిడకి అదనపు చాకిరి అయింది.

అయితేమట్టుకు మాత్రం ఏం? రామావతారం ఎట్లా బిక్కుబిక్కుమని బ్రతు కీడుస్తున్నాడో – పిల్లలు సైతం అంతే!

నాన్నమ్మని చూస్తే పులిని చూసినట్టే ఝుడుపు.

ఒకవేళ ఏ కారణంగానో ఏదయినా పెట్టించుకొని పిల్లలు తినకుండా వదిలి వేస్తే "వెధవల్లారా! అన్నీ తినకపోతే ఎట్లా ఎదుగుతార్రా! అయినా ముందు తెలీదూ ఎంత మింగగలరో:... తినండి!" అని కూరి మరి తినిపించేది.

చదవకుండా జ్వరంగిరం అని టక్కుటోస్తే ధర్మామీటర్ నోట్లో దూర్చి మరీ ఉష్ణోగ్రత చూసి జ్వరం లేకుంటే గుంజిగుంజి లేపి పుస్తకం చేతిలో పెట్టేది

ఇంక ఆటల విషయం మాత్రం ఆవిడకి బొత్తిగా విరుద్ధం. ముఖ్యంగా పిల్లలకి క్రికెటంటే పరమ పిచ్చి. అది చూస్తే గుంటూరుకారం రాసుకున్న మంట శివకామేశ్వరమ్మకు.

అందులోనూ క్రికెట్ ద్వేషి శివకామేశ్వరమ్మగారు.

నిజానికి రామావతారానికి క్రికెట్ పట్ల మక్కువ ఎక్కువేకాని, ఏం చేస్తాడు? తల్లి చేత చీవాట్లు తినాల్సి వస్తుందని మక్కువను మట్టిలో కలిపేసుకున్నాడు.

ఒక్కొక్కప్పుడు అతని అదృష్టంకొలదీ ఆవిడ ఏ పురాణానికో, పారాయణకో పోతే ఆ రోజు క్రికెట్ ప్రసారంగాని వుంటే తలుపు లన్నీ బంధించుకొని అతి తక్కువ స్థాయిలో సౌండ్ పెట్టుకొని పెళ్ళాం పిల్లలతో బిక్కుబిక్కు మని చూస్తాడు స్వేచ్ఛలేని పక్షిలా!

ఆ రోజు సైతం రామావతారం రాత్రి తొమ్మిది గంటల పది నిముషాలకి మద్రాసులో జరిగిన క్రికెట్ పోటీ హైలైట్స్ ప్రసారం వుందని తెలిసి తల్లి గుడి కెళ్ళటం తన గుడ్‌లక్‌గా భావించి టి.వి. వేసుకున్నాడు.

ఇలా వేసిన మరు నిముషం అలా అడుగు పెట్టింది శివకామేశ్వరమ్మ.

క్రికెట్ పిచ్చిలో తలుపు గడియ పెట్టటం మరచిన తన హడావుడికి మనసులో తిట్టుకుని తన గదిలోకి పరిగెత్తాడు రామావతారం.

గిన్నెలు తోలచడానికి పెరట్లో బావి దగ్గరకు జారుకుంది సునంద. పులి అలికిడికి ఛెంగున దూకిన లేళ్ళలా గదుల్లోకి దూరి పుస్తకాలు పట్టుకున్నారు పిల్లలు.

పాపం వాళ్ళు చేసిన తప్పు టి.వి. కట్టకపోవటం.

వచ్చి రాగానే టి.వి.లో క్రికెట్ కనపడిందేమో ఆవిడకి కోపం నసాళాని కంటింది. వెంటనే గబుక్కున వెళ్ళి టి.వి. ప్లగ్ లాగేసింది.

అట్నించటు కొడుగ్గదిలోకి వెళ్ళింది.

"ఏం నాయనా! రామావతారం! ఏం చేస్తున్నావు?" వ్యంగ్యంగా అంది.

"ఏం లేదమ్మా! వాల్మీకి రామాయణంలో కిష్కింధకాండలో...." నసిగాడు.

"అందులో కోతివా నువ్వు ఈ గదిలోకి గెంతావు అంతేనా?"

"మరి.... మరి..." నాన్చాడు.

"ఒరే! రామావతారం! నీకు బుద్ధి జ్ఞానం వున్నాయా లేవా? చెప్పు! టి.వి. కొనిపించింది దేనికి? పవిత్రమైన రామాయణం చూడ్డానికి. దానివలన పుణ్యం, పురుషార్థం దక్కుతాయి. కాని ఇదేం దిక్కుమాలిన ఆటరా! దీనివలన పుణ్యమా పాడా! పిల్లలు సైతం చదూ సంధ్యలు మాని టి.వి.లు చూడ్డమూను. రోడ్ను మీద మూడు పుల్లలు పాతి, తాటి టెంకలతో అడ్డమూను.... యిదేం క్రికెట్రా! మన ప్రాణాలమీదికి" అని ఎకాఎకీన ఏకింది.

గిన్నెలు బోర్లించడానికి వచ్చిన సునంద దొరికిపోయింది "ఏమ్మా! నే చూడలేదనుకున్నావా! నీ కేమొచ్చిందమ్మా! ఇంటిపనీ, వంటపనీ చక్కగా చేసుకొని ఆదర్శగృహిణిగా పేరు తెచ్చుకొని నలుగురి నోట్లో నానాలి కాని ఇలా క్రికెట్లంటూ వెర్రిమొర్రి కాలక్షేపా లెందుకూ? హాయిగా ఏ భాగవతమో చదూకుంటే పుణ్యం పరమార్థం" అని కసరకుండా కసిరినట్లు చీవాట్లు వేసింది.

ఇంక పిల్లలు సరేసరి బెదురు గొడ్లయ్యారు.

"ఒరే! ఈ దయ్యం ఎప్పుడు ఛస్తుందో కాని మనం హాయిగా క్రికెట్ చూడ్డానికి వీల్లేకపోతూంది." సలసల కాగే గుండెల్లో భావాన్ని గుసగుసగా తమ్ముడి దగ్గర బయటపెట్టాడు పెద్దాడు ప్రవర్!

"ఛీ! ఎవరింట్లోనూ లేదిలా! ఈ రాక్షసిపీడ బాగా తగులుకుంది. ఏ రాత్రో రాయితేస్తాను." ఇంకా చిన్నగా చెవి కొరికాడు సుగమ్. అన్నలిద్దరిలాగే నాయనమ్మపట్ల ఏహ్యతను వ్యక్తం చేసింది వెక్కిరింపులతో టి ఉష.

"ఈ నెలాఖరుకి రిలయన్స్ మొదలౌతుందిట. ఎలాగ చూట్టం"

"ఎక్కడికయినా నాయనమ్మ క్యాంపు కొడితే బాగుణ్ణు!"

"ఔన్రా! అన్నయ్యా!" ముగ్గురూ చదువుమాని గుసగుసలాడుతున్నారు.

"చదువుతున్నారా! హస్కుకొడుతున్నారా!"– అసలే శివకామేశ్వరమ్మగారివి పాము చెవులు.

ఆవిడ అదిలింపు వినీ వినడంతో ఎక్కడివారక్కడ కిక్కురుమనకుండా నిశ్శబ్ద పఠనంలో పడ్డారు.

మరునాడుదయం– పది గంటల ప్రాంతాన....


ఒకాయన– "శివకామేశ్వరమ్మగారూ!" అంటూ వచ్చాడు.

"పొందూరు పంచె– పైమీద తెల్లటి గ్లాస్కో ధోవతి... నుదుట్న విభూతి రేఖలు... నున్నగా గీసిన గడ్డం మీద మెరుస్తున్న ముడతలు.

ఆ శాస్త్రి ఎవరో తెలీక అబ్బురపాటు ననుభవించింది.

"అమ్మా లక్ష్మిమాతా! తమరేనా శివకామేశ్వరమ్మగారు." అని వదనాన్ని అవనతం చేసి ప్రణమిల్లి పలికాడు.

"నేనే నాయనా! ఏం పని" నడుం మీద చేతులు



వేసి ధీమాగా అడిగిందావిడ.

"ముందు నన్ను ఆశీర్వదించండమ్మా!" అని బోర్లాపడి ఆవిడ కాళ్లని పట్టుకొని కళ్లకి అద్దుకున్నాడు.

ఎవరో ముక్కూ మొహం తెలీనివాడు తన మనమడిని అపభ్రంశం చేసినందుకు తెగ మంటనిపించింది శివకామేశ్వరమ్మకు.

"నేనమ్మా! తంగవేలు కొడుకుని... నల్లతంబిని" వివరంగా చెప్పాడు

"ఆఁ! ఓరి నువ్వట్రా తంగవేలు కొడుకువి. అంటే హరిద్వార్‌లో పళ్లవ్యాపారం చేసిన తంగవేలు! రా రా... నాయనా.. ఒరే రామావతారం.. రామావతారం.." అని గావుకేక వేసినట్టు సంబరంతో పిలిచింది.

రామావతారం, సునంద పిల్లలు అంతా వచ్చారు

"ఒరే! వీడు నల్లతంబిని.. మన శిష్యుడు తంగవేలు... హరిద్వార్‌లో ఉంటున్నారని చెప్పానే! వాడి కొడుకు" అని రామావతారానికి చెప్పిందామె

అప్పుడు రామావతారంకి గుర్తొచ్చింది తన చిన్నతనంలో తండ్రి వెంట శివరావుతో కలసి హరిద్వార్ వెళ్లి పురాణ కాలక్షేపం పేరుతో శిష్యుల్ని వెంటబెట్టుకొని సంచారాలు చేయటం వారిచ్చే సంభావాలతో జీవితం నెట్టుకు రావటం. అంతా లీలగా

"అమ్మా! బాబుగారు కాలం చేశాక మీరు హరిద్వార్ వైపు రానయినా లేదు. మేమింతవాళ్లం అయినామంటే మీ చలవేనమ్మా! అందుకే నాన్న మిమ్మల్ని నాతో తీసుకురమ్మని పంపించాడు తప్పకుండా రావాలమ్మా! నాలుగు రోజులపాటు మా ఇల్లు పావనం చేద్దురుగాని.." అని ఎంతో ఆత్మీయత ఉట్టిపడేలా ఆహ్వానించాడు.

ఆ మాట విన్నంతనే అందరికీ కాకినాడ కాజా తిన్నంత పసందుగా అనిపించింది.

క్రికెట్ చూద్దామన్న ఆశను అణచేసుకోవటమే కాక నాయనమ్మ పెట్టిన నాల్మా తినేశారు.

ఇది జరిగాక క్రికెట్ వస్తే చాలు కట్టేస్తూ వుండేవాడు రామావతారం. పిల్లలు బేలముఖాలు చూడలేక, తల్లిదగ్గర భీతితో ఏమనలేక మల్లగుల్లాలు పడేవాడు

ఆదివారమైతే మరీను! రామాయణం కోసం కొంపంతా కుమ్మిపారేసేవారు చుట్టుపక్కల జనాలు.

వండుతూ వండుతూ సరిగ్గా ప్రకటనలన్నీ అయ్యేసమయానికి టి వి రూంలోకి అడుగుపెట్టాలనుకునేది శివకామేశ్వరమ్మ. కానీ వీల్లేకపోయేది పోనీ ఎవరినీ అంటకుండా ఓ మూలన నిలుచుని దర్శించాలనుకునేది ఒక్కసారి అట్లాగే నిలుచుంటే ఎవడో పిల్లాడు ఆవిడని తగిలేశాడు. దాంతో గయ్యిమని లేచిపోయి తిట్ల వర్షం కురిపించటమే కాక ఏ గుంటడు కనిపిస్తే ఆ

## దిలీప్ అడుగు జాడల్లో అమితాబ్!



తన యిమేజ్‌ను నిలబెట్టుకొనేందుకు అమితాబ్‌బచ్చన్-దిలీప్‌కుమార్ అడుగు జాడల్లో నడుస్తున్నాడట. నితిన్‌బోస్‌ను అడ్డం పెట్టుకొని దిలీప్‌కుమార్ 'గంగా-జమున'ను నిర్మించినట్లు బచ్చన్ 'కౌన్‌కరే ఫరియాద్'కు కె. సి. బొకాడియాను బినామీ డైరెక్టర్‌గా పెట్టుకున్నాడని కొందరంటున్నారు.

చిత్రరంగంలో ఒకనాడు ఎంతో ఎత్తుకెదిగి దెబ్బ తిన్న బచ్చన్ ఈనాడు తారాపథంలో తన స్థానాన్ని పదిలపరచుకునేటందుకు ఎన్ని పాట్లు పడుతున్నాడో నని శత్రువులంటున్నారు. అప్పట్లో దిలీప్ కుమార్, రాజేష్‌ఖన్నాలను అమితాబ్ దాటిపోయాడనుకున్నారుగాని, యిప్పుడు అటువంటి వాళ్ళు ఎక్కువగా లేరు అని ఒక వాదం.

గుంటడి వీపు మీద, వీపు మీద నాలుగు వేసింది.

శివకామేశ్వరమ్మ ఉగ్ర రూపం చూడ్డంతోటే మిగతా గుంటలంతాహడలిపోయి పరిగెత్తారు

ఇదీ ఒకందుకు మంచిదే అనుకున్నాడు రామావతారం మరేనాడూ టి వి. దగ్గరకు చేరలేదెవ్వరూ.

రామాయణం టైముకి మాత్రం మనవల్ని కోరి పిలుచుకువచ్చి కూర్చోమనేది. కాని రామాయణం తరువాత గవాస్కర్ ప్రజెంట్స్ – క్రికెట్ ప్రోగ్రాంపై వుండే శ్రద్ధ, రామాయణం మీద లగ్నమయ్యేది కాదు. కాని సరిగ్గా 'మంగళ్' అన్న చివర పాట రాభయం – "ఇంక కట్టేద్దూ! వెధవ సంత.. క్రికెట్ కాబో లింక్" అని రకీమని చెప్పేది

"నాయనమ్మా! ప్లీజ్ ప్లీజ్ ఈ అరగంట" అని మనవలు ధైర్యం తెచ్చుకుని బ్రతిమాలితే "ఏదీ పుస్తకాలు తీస్తారా? వాత లెయ్యాలా?" అని త్రుళ్ళి కసిరేది శివకామేశ్వరమ్మ.

వెంటనే– "బాబూ! మీ బాబుగారు వెంకట శివరావుగారుండే రోజులేవేరు... అప్పటి శకులు వేరు. ఈ ముసలికాలాన ఎక్కడికని తిరగ్గలను. " అని ఆ నాటి రోజులకీ- ఈ నాటి రోజులకీ భేదం చెప్పటంలో ఒక పావుగంట కాలం తినేసింది.

అది వినగానే అంతా చప్పబడిపోయారు.

"అలాగంటే కాదమ్మా! నాన్న మరీ మరీ చెప్పారు తీసుకురమ్మని మీరు నాతో ఎలాగయినా, హరిద్వార్ ఎట్లాగయినా రావాలి. మీ పురాణ కాలక్షేపం విందామని నాన్నకి చాలా కోరిగ్గా ఉంది" పట్టుబట్టాడు నల్లతంబి.

కాదనలేక పోయింది శివకామేశ్వరమ్మ

భోజనాలయినాక కాస్త ఎండ పొడ తగ్గంగానే పట్టలు సర్దుకొని నల్లతంబితో హరిద్వార్ బయలుదేరి వెళ్లిపోయింది

"యాహూ!" అరిచారు పిల్లలు

గిరగిర పిల్లల్ని త్రిప్పేశాడు రామావతారం

కూనిరాగాల్ని స్వేచ్ఛగా మొదలెట్టింది సునంద

"ఒరే పిల్లలూ! నాయనమ్మ వెళ్లిపోయింది నాలుగు రోజుల్లో రిలయన్స్ కప్ పోటీలు మొదలు నల్లతంబి దయవల్ల క్రికెట్ చూడ్డానికి స్వాతంత్ర్యం వచ్చింది" ఏమిటి మాట్లాడుతున్నాడో తనకే తెలియని గమ్మత్తయిన హుషారు రామావతారాన్ని చుట్టేసింది.

"గవాస్కర్ సిక్సర్స్ కొట్టాలి" పిల్లలు గాల్లోకి దండాలు విసురుతున్నారు.

సునంద విలాసంగా నవ్వుతోంది. భర్త పిల్లల చేష్టలకు రిలయన్స్ వరల్డ్ కప్ క్రికెట్ ప్రత్యక్ష ప్రసారం అయ్యే రోజురానే వచ్చింది.

అందరూ ఉద్విగ్నంగా బుల్లితెర ఎదుట ఎంతో ఆపేక్షగా చూస్తున్నారు.

రిలయన్స్ ఎంబ్లమ్ రంగు రంగుల విశ్లేషణాలను కుమ్మరిస్తూ.. కొన్ని లక్షల కళ్లకెదురుగా దర్శనానికి వచ్చి సెకనులో మాయమైంది.

చాలా టెన్షన్‌గా ఉంది.

పాకిస్తాన్ వెర్సస్ వెస్టిండీస్

ఆట మొదట్లో నజ్జుగా ఉన్నా.. క్రమేపి వేడిని పుంజుకుంది క్లీన్ బౌల్డ్‌లు . బౌండ్రీ, సిక్సర్‌లు మనసుల్లో అంతర్వేతన నుద్దీపిస్తున్నాయి

కొద్ది దినాలయినాయి

భారత్ జట్టు దిగిన రోజు. రామావతారం సెలవుపెట్టి మరీ టి వి. కి అతుక్కుపోయాడు.

# యువతీ కవితా!



## యువకుని పాత్ర

చదువుకున్న కళాశాల,
నిరుద్యోగిగా నిలిపింది
నమ్ముకున్న ప్రకృతి
నట్టేటున ముంచింది
ప్రేమించిన ప్రేయసి
పిచ్చివాడిగా మార్చింది
ఆడి, పాడుకున్న స్నేహం
అగుపడకుండా పోయింది
కరడుగట్టిన ఈ సమాజం
కసాయివాడిగా మార్చింది
ఇదీ మన సమాజంలో
యువకుని పాత్ర. ....!

—పి. మురళి

## కన్నీటిని ఈదకు

కన్నీటిని ఈదకు నేస్తం
కన్నీటిని చేదు నేస్తం!
ఊట ఊట కలిస్తే
జలపాతమౌతుంది
చేద చేద కలిస్తే
చెరువు ఎండిపోతుంది!

అడిగోపుల వెంకటరత్నమ్

## గురుదేవో భవ!

ఐదు వేళ్ళూ నోటికందని రోజుల్లో
అచ్చులు, హల్లులతో
నరాలు తెగేట్టు
తరగతి గదుల్ని
కంపింప చేసారానాటి
బతకలేని బడిపంతుళ్ళు... !
కాని
రూపాయలకు రూపాయలు
అందుకుంటున్నా
నోరు పెగల్చక
అజీర్తితో కుర్చీల్లో కునికిపాట్లు
పడుతున్నారీనాటి చాలామంది
మాష్టార్లు!

—మోదు రాజేశ్వరరావు

## ఆభరణం

స్తబ్దతను
భంగం చేసే శబ్దం
కార్మికుని వ్యక్తిత్వం
నేలకు
నాగలి పెట్టే గిలిగింత
కర్షకుని కృషికి సంకేతం
చీకటిని
ఛేదించే వెలుగు కిరణం
ఆశావాది ఆభరణం!

—జోగారావ్ గుండాన

## భ్రమ

నీ మనోరూపం 'కారు నలుపని
తెలియక మునుపు
నీవో మెరిసిన రంగుల హరివిల్లువని
నీ ప్రతి చర్య ఓ 'ముల్లని'
తెలియక మునుపు
నీవో విరిసిన పొదరిల్లువని
'భ్రమ' పడ్డాను సుమా!?

—దగాని సుధ

సీరియస్‌గా సాగుతోంది. ఆట. హిందీ, ఇంగ్లీషులలో కామెంట్రీ మృదుతరంగా వినిపిస్తోంది.

మధ్యలో తలుపు చప్పుడు వినిపించింది.

వెళ్ళి తీసింది సునంద.... కెవ్వుమంది.

ఆ అరుపుకి ఒళ్ళు జలదరించిన రామావతారం మూర్ఛ తప్పి పడిపోవలసిందే కాని, టి. వి. కట్టేశాక రూంకెళ్ళి పడిపోయాడు. చిన్న మరిడమ్మ పండుగకి ఎలుగుబంటి వేషం చూట్టంతో బెంబేలెత్తినట్లు గదుల్లోకి దూరారు పిల్లలు.

ఒక్క క్షణం—

"ఇస్ ఓవర్ మే యహ్ అఖరీ గేంద్ హై...." కామెంట్రీ వినిపించ సాగింది.

నమ్మలేక పోయాడు రామావతారం!!

మాయనుకుంది సునంద!!

గిల్లి చూసుకున్నారు పిల్లలు.

నెమ్మది, నెమ్మదిగా తలలు బయటకు పెట్టి చూశారు. పిదప ఒక్కొక్కరే ఒక్కొక్క అడుగు వేసుకుంటూ టి. వి. పరిసరాల్లోకి రాసాగారు.

## క్రికెట్! క్రికెట్ !!

ఆమె! ఎవరో కాదు,
క్రికెట్‌ను తీవ్రంగా ద్వేషించే—
క్రికెట్ ఊసెత్తితే పిల్లలకు వాతలేసే—
క్రికెట్ వస్తే చాలు తకాలున టి. వి. కట్టేసే—
శివకామేశ్వరమ్మ—!?!

సాక్షాత్తూ అమే టి. వి. కి ఎదురుగా కుదురుగ్గా కూర్చొని క్రికెట్ తిలకిస్తోంది.

ప్రపంచంలో క్రొత్త వింతేదైనా వుటంకించమంటే ఇదని చెప్పటానికి సంసిద్ధుడై ఉన్నాడు రామావతారం.

ప్రసారం పూర్తయ్యేదాకా కిక్కురుమనలే దెవరూ!

టి. వి. కట్టేసి ఇటు తిరిగి అందరి వంక సుప్రసన్నంగా చూసిందావిడ.

"ఒరే! మీ అందరికీ నేను క్రికెట్ చూడడం వింతగా, విడ్డూరంగా అనిపిస్తోంది కదూ! హరిద్వార్‌లో తంగవేలు మనుమడు క్రికెట్ చూస్తుంటే గభాలున టి వి కట్టేశాను ఇక్కడిలాగే కోపంతో

కాని వాడు గయ్యిమని లేచి క్రికెట్ అంటే మీకు తెలీదు. అదెలా ఉంటుందో ఒక్కసారి చూస్తే మరి వదలరని చెప్పి నన్ను బలవంతంగా కూర్చొ బెట్టాడు. మొత్తం క్రికెట్ గురించి వివరిస్తూ చెప్పాడు... ఎందుకోగాని ఒకే ఒక్క గంటలో నా మనసు మారిపోయిందిరా! ఇంతకాలంకి "క్రికెట్" అంటే అందరూ ఎందుకు పడిఛస్తారో అర్థమైందిరా! ఒకే ఒక్క రోజుతో క్రికెట్ పిచ్చి మీలానే నాకూ పట్టుకుందిరా! అందుకేరా!.... మీ అందరితో సరదాగా మనింటిలో చూద్దామని వచ్చేసారా!" అని ఉల్లాసపు టూయ లలో ఊగిపోతూ చెప్పింది శివకామేశ్వరమ్మ.

పిల్లలు ఆ సంతోషంలో శివకామేశ్వరమ్మ గారి దగ్గర భయభక్తుల మాట మరిచి అరిచారు.

"ఒరే రామావతారం.... నా కన్నీ అర్థమైనాయి కాని "రన్‌రేటంటే ఏమిట్రా!" అని తల్లే తనని. ప్రశ్నిస్తుంటే ఈ లోకాన్ని విస్మరించాడు రామావతారం.

●